GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 28-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



2లో

## ఫోన్ మాట్లాడొద్దని మందలించిన తండ్రి..
## రైలు కింద పడి విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ : ఫోన్ మాట్లాడొద్దనితండ్రి కూతురిని మందలించడమే నేరమైంది. మనస్తాపం చెందిన విద్యార్థిని తండ్రి కళ్ల ముందే రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే..హైదరాబాద్ -- ఛత్రినాకలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ కూతురు తేజస్వి(17) సెకండ్ ఇయర్ ఇంటర్ చదువుతున్నది.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడం తేజస్వి నిత్యం అర్ధరాత్రి వరకు ఫోన్‌లో మాట్లాడుతుండడం గుర్తించిన తడ్రి శ్రీనివాస్ అలా మాట్లాడటం తప్పు అని మందలించాడు. దీంతో మనస్తాపానికి గురై అర్ధరాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన తేజస్వి.. ఉప్పుగూడ వద్ద తండ్రి కళ్ల ముందే వేగంగా వస్తున్న గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది.



## మృతుని కుటుంబానికి
## ఆర్థిక సాయం అందజేత

**- కుర్రారం గ్రామానికి చెందిన గజం శ్రీనివాసు కుటుంబానికి రూ.5 వేల అందజేత**

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన గజం శ్రీనివాసు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి కుర్రారం గ్రామ సర్పంచ్ బొడ్డు భాస్కర్ గురువారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రావి కొండల్‌రెడ్డి, పాల సొసైటీ చైర్మన్ పెట్టపర్తి రాజిరెడ్డి, కోఆపరేటివ్ మాజీ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, గజం చంద్రయ్య, గజం భాస్కర్, గజం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధం.. రాఖీ బంధం

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ లిలిరక్షాబంధన్‌లిలి. ఒకే కుటుంబంలో పెరిగినా, వేర్వేరు జీవిత మార్గాల్లో ప్రయాణించినా అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ఆప్యాయత, ప్రేమ, అనుబంధం ఎప్పటికీ ప్రత్యేకమే. ఆ బంధాన్ని మరింత బలపరిచే పండుగే రాఖీ పండుగ. రాఖీ రోజున చెల్లెలు తన అన్న చేతికి రాఖీ కడుతుంది. తనకు జీవితాంతం రక్షణగా నిలవాలని, ప్రతి కష్టంలో తోడుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది. రాఖీ కట్టించుకున్న అన్న కూడా చెల్లెలి సంతోషం, భద్రత కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇస్తాడు. ఈ చిన్న దారంలో దాగి ఉన్న ప్రేమ, నమ్మకం, బాధ్యతలే రాఖీ పండుగ ప్రత్యేకత.

**ప్రేమతో కట్టే పవిత్ర బంధం**

రాఖీ అనేది కేవలం ఒక దారం మాత్రమే కాదు.. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న విడదీయరాని అనుబంధానికి గుర్తు. చిన్ననాటి జ్ఞాపకాలు, ఆటపాటలు, అల్లర్లు, గొడవలు, మళ్లీ కలిసిపోయే ప్రేమ.. ఇవన్నీ ఈ బంధాన్ని మరింత గొప్పగా నిలబెడతాయి. ఎంత దూరంగా ఉన్నా రాఖీ పండుగ వచ్చిందంటే సోదర సోదరీమణుల మనసులు ఒక్కటవుతాయి.

**మిఠాయిలతో.. ముచ్చట్లతో..**

పండుగ రోజు ఇంట్లో సందడి నెలకొంటుంది. చెల్లెళ్లు అందంగా ముస్తాబై పూజా తాళితో అన్నకు హారతి ఇస్తారు. రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారు. అన్నలు తమ చెల్లెళ్లకు బహుమతులు అందిస్తూ ప్రేమను పంచుకుంటారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడుపుతారు.

**కాలం మారినా బంధం మారదు**

నేటి ఆధునిక జీవితంలో ఉద్యోగాలు, చదువులు, ఇతర కారణాలతో అన్నాచెల్లెళ్లు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నా రాఖీ బంధం మాత్రం అలాగే కొనసాగుతోంది. స్వయంగా కలిసి రాఖీ కట్టలేని వారు పోస్టు, కొరియర్, ఆన్‌లైన్ ద్వారా రాఖీలు పంపించుకుంటున్నారు. వీడియో కాల్‌లో అయినా పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటూ తమ ప్రేమను పంచుకుంటున్నారు.

**రాఖీ ఇచ్చే సందేశం**

రక్షణ అంటే కేవలం ఒకరిని కాపాడటమే కాదు.. వారి ఆనందంలో తోడుగా ఉండటం, కష్టసమయంలో ధైర్యం చెప్పడం, జీవితంలో ముందుకు సాగేందుకు ప్రోత్సహించడం కూడా. అన్నాచెల్లెళ్ల మధ్య ఇలాంటి ఆప్యాయత, నమ్మకం, పరస్పర గౌరవం ఎప్పటికీ కొనసాగాలనే సందేశాన్ని రక్షాబంధన్ అందిస్తుంది.

**రాఖీ కట్టే ఆ క్షణం.. ప్రేమను గుర్తుచేస్తుంది..**
**ఇచ్చే మాట.. బాధ్యతను గుర్తుచేస్తుంది..**
**నిలిచే బంధం.. జీవితాంతం తోడుగా ఉంటుంది..!**

# నుమతుల్లేని రైస్‌మిల్లు కూల్చివేత

పెద్దమందడి/ కొత్తకోట వనపర్తి జిల్లాలోని కొత్తకోట, పెద్దమందడి మండలాలోని రైస్ మిల్లులను అధికారులు గురువారం తనిఖీ చేశారు. అనుమతి లేకుండా నిర్మించిన రైస్‌మిల్లును అధికారులు కూల్చి వేయించారు. వనపర్తి జిల్లా, పెద్దమందడి పరిధిలోని మోజర్ల సమీపంలో సర్వే నెంబర్ 327లో చాముండి పేరుతో రైసుమిల్లు నిర్మించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఆ రైస్‌మిల్లుకు నాలా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, బోరుబావి, భవన నిర్మాణం తదితరాలకు అనుమతులు లేవని తేలింది. నిబంధనల ప్రకారం మిల్లు యజమానులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. కానీ వారు అనుమతి పత్రాలు సమర్పించలేదు. సీఎంఆర్ విషయం లోనూ అక్రమాలకు పాల్పడినట్లు గతంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. అందుకు రూ. 13,33,11,523 చెల్లించాలని నోటీసులు ఇచ్చినా యజమాని స్పందించలేదు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో పరిణితి, ఎస్ఐ జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైస్‌మిల్లును కూల్చివేయించారు. కొత్తకోట మండలం, విలియంకొండ శివారులోని సాంబశివ రైస్‌మిల్లును తనిఖీ చేశారు. మిల్లు నిర్మాణానికి అనుమతులు లేవని, 10 రోజుల్లో తీసుకొని సమర్పించాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు. అలాగే రూ.4 కోట్ల విలువైన కస్టమ్ మిల్లింగ్ రైస్ అప్పగించలేదని అధికారులు తెలిపారు.





# యూత్ కాంగ్రెస్ బలోపేతం కొరకు కమిటీలు

**- యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్**

**నూతకల్ (క్రైమ్ మిర్రర్):** యూత్ కాంగ్రెస్ మండల, గ్రామ కమిటీలను పూర్తిస్థాయిలో నియమించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ అధ్యక్షతన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్ గౌడ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టబోయే నామినేటెడ్ పదవులలో యూత్ కాంగ్రెస్ కు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఇప్పటికే అగ్ర నాయకులను సంప్రదించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావ్యసుధీర్ రెడ్డి, విజయ భాస్కర్ సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జావిద్ బేగ్, అజీమ్, మహేష్, వివిధ మండలాల అధ్యక్షులు సమీర్, అనిల్, నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కార్తీక్, బొల్క సైదులు, కొరివి గంగయ్య, మరికంటి అశోక్, ఉప్పల మురళి, శ్రీధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థుల మృతి

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు నిండు ప్రాణాలు బలి**

**గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఘటన**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 27 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. ఇబ్రహీంపట్నం పోలీసుల కథనం ప్రకారం.. గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు కళాశాల పక్కనే ఉన్న హాస్టల్‌లో ఉంటున్నారు. రాత్రి భోజనం తర్వాత ఆ ఐదుగురు కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా.. మాల్‌వైపు నుంచి వస్తున్నవాహనం వెనుక నుంచి అతివేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. వారిలో ఒక విద్యార్థి ప్రమాదం నుంచి తప్పించుకోగా.. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో నిజామాబాద్‌కు చెందిన హర్ష(18)అనే విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందగా.. నిర్మల్ జిల్లాకు చెందిన శివరాజ్(18)అనే విద్యార్థి నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ గురువారం ఉదయం మృతిచెందారు. మిగిలిన మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు.



## అక్రమ అంతస్తులపై సీఎంసీ కొరడా...

**మక్తా విలేజ్ లో కూల్చివేత షురూ.....**

**క్రైమ్ మిర్రర్ మియాపూర్ ప్రతినిధి :** అనధికార నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) దూకుడు పెంచింది. కమిషనర్ ఆదేశాల మేరకు మక్తా విలేజ్, సరే. నం. 44/5/4, ప్లాట్ నెం. 15 లో ఉన్న భవనంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఉన్న భవనంపై అక్రమంగా నిర్మించిన నాలుగు అంతస్తులను కూల్చివేత ప్రక్రియ గురువారం ఉదయం ప్రారంభమైంది. అనుమతులు లేకుండా అదనపు ఫ్లోర్లు వేసినట్లు గుర్తించిన టౌన్ ప్లానింగ్ విభాగం, వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందంతో కలిసి డెమోలిషన్ చేపట్టింది. జేసీబీ లతో అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్నారు. అంజయ్యనగర్ ఘటన తర్వాత సీఎంసీ పరిధిలో ఎక్కడా అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, నిర్మాణంలో ఉన్న అక్రమ భవనాలన్నింటినీ ఇదే తరహాలో కూల్చివేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఎంఎన్ఆర్ యూనివర్సిటీలో ఖేలో ఇండియా సంవాద్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27:** జాతీయ క్రీడా దినోత్సవం--2026 సందర్భంగా సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ యూనివర్సిటీలో మై భారత్, కేంద్ర యువజన వ్యవహారాలు--క్రీడల మంత్రిత్వ శాఖ సమన్వయంతో 'ఖేలో ఇండియా సంవాద్--ఖేల్ కీ బాత్ పీఎం కే సాత్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు చెందిన సుమారు 1,600 మంది విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతర్జాతీయ స్విమ్మర్, స్పోర్ట్స్ ఐకాన్ ఎం. సుహాస్ ప్రీతమ్ మైలారి కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రొఫెసర్ ఏ. శివశంకర్ స్వాగత ప్రసంగం అనంతరం స్పోర్ట్స్ ఐకాన్‌తో పాటు ముఖ్య అతిథి, ఎంఎన్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఎం.ఎన్. రవి వర్మ, వైస్ ఛాన్సలర్ ఆర్‌వీకే కృష్ణ చేలన్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమ నిర్వాహక కార్యదర్శి, ఈవెంట్ నోడల్ అధికారి డాక్టర్ ఆర్. సురేష్ కార్యక్రమ వివరాలను వివరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న జాతీయ వర్చువల్ కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించారు. అనంతరం నిర్వహించిన యువ సంవాద్‌లో విద్యార్థులు స్పోర్ట్స్ ఐకాన్‌తో క్రీడలు, క్రీడా రంగంలో అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా యువ సంవాద్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం చివరలో ఎంఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటగిరి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గీతం, సామూహిక ఫోటోతో కార్యక్రమం ముగిసింది. నిర్వాహక కమిటీ సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మహాధర్నా..!!

- వేతన సవరణ వెంటనే అమలు చేయాలని ఉద్యోగుల డిమాండ్
- పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యాలు విడుదల చేయాలని విజ్ఞప్తి
- ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని నాయకుల డిమాండ్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణను అమలు చేయాలని కోరారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నాయకులు కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని, వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పూర్తి స్థాయిలో పరిష్కారం లభించలేదని నాయకులు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలు, భత్యాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల ఆర్థిక, ఉద్యోగ, పదవీ విరమణ సంబంధిత సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇకనైనా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఐక్యంగా ఉద్యమించి తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.


# బంజారాల ఆత్మగౌరవ ప్రతీక 'తీజ్'



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్) :** బంజారాల సంస్కృతీ వైభవానికి, ఆత్మగౌరవానికి 'తీజ్' ఉత్సవాలు ప్రత్యక్ష ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ పేర్కొన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమరల తండాలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించిన తీజ్ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉత్సవాల శోభను ద్విగుణీకృతం చేశారు. తండాకు చేరుకున్న నేతలకు స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్, వార్డు సభ్యుడు శీను నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సాంప్రదాయ పద్ధతిలో, మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గిరిజన ఆరాధ్య దైవాలైన సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మేరమ్మల చిత్రపటాలకు నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ప్రార్థించారు. లంబాడీ సాంప్రదాయ దుస్తులు, ఆభరణాలు ధరించి, నెత్తిన తీజ్ బుట్టలను మోస్తూ యువతులు నృత్యాలు చేయగా, నేతలు వారితో కలిసి అడుగులు వేస్తూ ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రకృతిని దైవంగా భావించే గిరిజనుల జీవన విధానం విశ్వమానవాళికే ఆదర్శప్రాయమన్నారు. సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలనే లోకకల్యాణ కాంక్షతో గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు కఠినోపవాస దీక్షలతో ఈ పండుగను నిర్వహించడం అద్భుత ఘట్టమని కొనియాడారు. తండాల ప్రగతికి, గిరిజనుల ఆత్మగౌరవ రక్షణకు, హక్కుల సాధనకు తాము ఎల్లప్పుడూ అగ్రభాగంలో నిలిచి పోరాడుతామని స్పష్టం చేశారు. అనంతరం మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. ఆధునిక యుగంలోనూ గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను సజీవంగా కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందిస్తున్న తండా ప్రజలను అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక ముఖచిత్రంలో తీజ్ ఉత్సవాలకు అత్యున్నత స్థానం ఉందన్నారు. తండాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం శ్రమిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్‌లను తండా పెద్దలు, గిరిజన మేధావులు బంజారా సాంప్రదాయ పద్ధతిలో శాలువాలు కప్పి గౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, తండా పెద్దలు, యువతులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంధత్వ నివారణే లక్ష్యంగా లయన్స్ విజన్ సేవలు

- ఆగస్టు 30న సికింద్రాబాద్‌లో ప్రత్యేక సమావేశం
- మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజంలో అంధత్వాన్ని నివారించడంతో పాటు దృష్టి లోపాలతో బాధపడుతున్న వారికి మెరుగైన నేత్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 పరిధిలోని లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు మల్టిపుల్ డిస్ట్రిక్ట్ విజన్ కోఆర్డినేటర్ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈనెల 30న ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్ లయన్స్ భవన్‌లోని భవర్‌లాల్ జైన్ ఆడిటోరియంలో కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు, కార్యదర్శులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

**ఒకే వేదికపైకి నేత్ర వైద్య సేవా సంస్థలు.....**

2026--27 సంవత్సరానికి విజన్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని సేవా సంస్థలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర సమన్వయంతో పనిచేయడమే తన ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. నేత్ర వైద్య రంగంలో పనిచేస్తున్న ప్రతినిధులు తమ అనుభవాలు, ఆలోచనలను పంచుకోవడం ద్వారా సేవా ఫలితాలు ప్రజలకు మరింత వేగంగా చేరువవుతాయని అభిప్రాయపడ్డారు. లయన్స్ సంస్థకు నేత్ర సంరక్షణ అత్యంత ప్రాధాన్యమైన రంగామని, ప్రజలకు దృష్టి లోపాల నుంచి ఉపశమనం కలిగించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

**సేవల సమీక్ష -- భవిష్యత్ కార్యాచరణ...**

ఆగస్టు 30న జరిగే సమావేశంలో పాల్గొనే ప్రతి కంటి ఆసుపత్రి మరియు విజన్ సెంటర్ తమ సేవా కార్యకలాపాలు, సాధించిన ప్రగతి నివేదికలను వివరించేందుకు ఐదు నిమిషాల సమయం కేటాయించనున్నట్లు చెన్నకిషన్ రెడ్డి తెలిపారు. ఈ వేదిక ద్వారా వివిధ కేంద్రాల్లో అమలవుతున్న ఉత్తమ సేవా విధానాలను ఇతర ప్రాంతాలకు విస్తరించడం, నేత్ర వైద్య సేవలను అందించడంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం, భవిష్యత్ కార్యక్రమాలకు సంబంధించి సమష్టి ప్రణాళికను రూపొందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. మల్టిపుల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని లయన్స్ కంటి ఆసుపత్రులు, విజన్ సెంటర్ల చైర్‌పర్సన్లు, కార్యదర్శులు నివేదికలతో తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎంగలి బాలకృష్ణ, కోశాధికారి లయన్ గంప శ్రీను, వివిధ డిస్ట్రిక్ట్ చైర్మన్లు, పీఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టు ముంపు నుంచి గోకారం, ఎర్రవల్లి గ్రామాలను కాపాడాలి

- మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి
- సచివాలయంలో డిండి ఎత్తిపోతల పథకంపై మంత్రులు ఉత్తమ్, జూపల్లి అత్యవసర సమీక్ష



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** డిండి ఎత్తిపోతల పథకం వల్ల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని చారగొండ మండలం గోకారం, ఎర్రవల్లి గ్రామాల ప్రజలు భూములు, నివాసాలు కోల్పోయే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. డిండి ప్రాజెక్టుపై రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జువైనల్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుల నేతృత్వంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన అత్యవసర సమీక్షా సమావేశంలో ఆయన ఈ అంశాన్ని తీవ్రంగా లేవనెత్తారు.

**సాంకేతిక మార్పులతో భూసేకరణ తగ్గించాలి...**

నల్గొండ ప్రాంతానికి సాగునీరు అందించే క్రమంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన గోకారం రైతులు విలువైన వ్యవసాయ భూములు కోల్పోవడంతో పాటు, ఎర్రవల్లి గ్రామపంచాయతీ మరియు తండా మొత్తం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురై నివాసాలను కోల్పోవడం సమంజసం కాదని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం అవసరమైనప్పటికీ, స్థానిక ప్రజల జీవనోపాధిని, గ్రామాల ఉనికిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రాజెక్టు రూపకల్పన, ఎత్తు, సామర్థ్యాలలో అవసరమైన సాంకేతిక మార్పులు చేయడం ద్వారా భూసేకరణను సాధ్యమైనంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పరిష్కారాలను అన్వేషించాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు. సాధ్యాసాధ్యాల పరిశీలనకు నిర్ణయం రైతుల ప్రయోజనాలకు, స్థానిక ప్రజల జీవనోపాధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, భూసేకరణ వల్ల కలిగే నష్టాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు లేదా సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు సాంకేతికంగా ఉన్న అన్ని సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ ఇతర సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారికి ఘన వీడ్కోలు

**సీహెచ్‌పీల అభివృద్ధిలో రామమూర్తి సేవలు ప్రశంసనీయం: జీఎం రాధాకృష్ణ**

**మందమర్రి ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో జీఎం (ఈఅండ్ఎం) సీహెచ్‌పీ కార్పొరేట్‌గా సేవలందిస్తున్న సోమయాజులు వి. రామమూర్తి ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు రామమూర్తి అందించిన సుదీర్ఘ సేవలను కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు సీహెచ్‌పీల పనితీరు మెరుగుదలకు రామమూర్తి అందించిన సేవలు అభినందనీయమని జీఎం ఎన్. రాధాకృష్ణ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పాటు పూర్తి నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ సంస్థ ప్రగతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సహచర అధికారులతో సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం రామమూర్తిని అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం జి. ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజినీర్ (ఈఅండ్ఎం) బాలాజీ భగవతిజా, ఏజీఎం (ఎఫ్అండ్ఏ) ఆర్. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, కేకే ఏజెంట్ ఖాదిర్, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, ప్రాజెక్టు ఇంజినీర్ వంశీధర్, డీజీఎం (ఐఈడీ) కిరణ్‌కుమార్, ఎస్ఈ చంద్రమౌళి, ఎస్ఈ (ఈఅండ్ఎం) నరేష్ తదితర అధికారులు పాల్గొని రామమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 27:** తెలంగాణ శివాజీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాలవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ శివాజీ సేన రాష్ట్ర అధ్యక్షుడు తోట మధుకర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బాలవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులపై పోరాటం చేస్తామని అన్నారు. ఆలయాల్లో కుల వివక్షను ఎండగడతామని తెలిపారు. ధర్మ రక్షణ ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. యువత వినాశనానికి కారణమవుతున్న గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని బాలవర్ధన్ రెడ్డి తెలిపారు.





# జర్నలిస్టుల నేత కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలలో అన్నదానం...

**కోదాడ శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ఘనంగా నిర్వహణ...**

**కోదాడ ఆగస్టు 27 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : రాష్ట్ర జర్నలిస్టుల నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమక్షంలో వారి చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. అనంతరం ఆశ్రమంలోని వికలాంగులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, సమాజహితం కోసం కలం పట్టే జర్నలిస్టులు.. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమన్నారు. సమాజంలో ఆపన్నులను ఆదుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు నిర్వహించడం ద్వారా అంజన్‌గౌడ్ ఆశయానికి తగినట్లుగా మంచిని చాటుకున్నారని కొనియాడారు. తోటి జర్నలిస్టుల ఆప్యాయతానురాగాల మధ్య జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు కుడుముల సైదులు, సన్నీరు మురళి, నజీర్ , గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, దామోదర్ , సంపత్, శ్రీనివాస్, వాసు, శేఖర్ సునీల్ , రంగా ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన కల్పించిన సర్పంచ్ ఆవుల సుందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి: గ్రామంలో గురువారం సర్పంచ్ ఆవుల సుందర్ అధ్యక్షతన సార్ పై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటరు జాబితా, పేర్ల నమోదు, వివరాల సవరణ, అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్లు తమ పేరు, వయస్సు, చిరునామా, ఫొటో తదితర వివరాలను పరిశీలించుకోవాలని సర్పంచ్ సూచించారు. వివరాల్లో తప్పులు ఉంటే ఆధారాలతో సవరణ చేసుకోవాలని, 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియకు ప్రజలు సహకరించాలని సుందరయ్య కోరారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పీఎఫ్.. పెన్షన్ క్లెయిమ్‌లకు ఇక వేగం!

**'జీరో పెండింగ్' లక్ష్యంగా సీఎంపీఎఫ్ చర్యలు**

**మందమర్రిలో జీఎం ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష**

**మందమర్రి, ఆగస్టు 27(క్రైమ్ మిర్రర్) :** సింగరేణి ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంపీఎఫ్ రీజియన్--2 ప్రాంతీయ కమిషనర్లు వై.భరత్‌కుమార్, గోవర్ధన్ తెలిపారు. మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జీఎం ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సీఎంపీఎఫ్, పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కమిషనర్లు తెలిపారు. పీఎఫ్, పెన్షన్‌కు సంబంధించిన లావాదేవీలన్నింటినీ సీ-కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే పెన్షన్ క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు 'ప్రయాస్' నూతన విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఏరియాలోని వివిధ గనుల్లో పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, పెన్షన్ క్లెయిమ్‌లను సంక్షేమ అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి క్లెయిమ్‌ను పరిశీలించి త్వరితగతిన క్లియర్ చేస్తామని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్లు హామీ ఇచ్చారు.




### మధ్యవర్తులకు తావులేదు

దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉద్యోగులు సీఎంపీఎఫ్, పెన్షన్ సేవలను నేరుగా పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సేవలను పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ వై.భరత్‌కుమార్‌ను మందమర్రి ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీఎంపీఎఫ్ సిబ్బంది అనిత, వరప్రసాద్, వెంకట్‌రెడ్డి, వివిధ గనుల సంక్షేమాధికారులు, సింగరేణి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షాబంధన్ సోదరభావానికి ప్రతీక : ప్రిన్సిపల్ బొడిగె విజయ్‌కుమార్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రక్షాబంధన్ సోదరభావానికి ప్రతీక అని సౌమ్య విద్యామందిర్ పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్‌కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఉన్న సౌమ్య విద్యామందిర్ (ఎస్‌వీఎం) పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సహచర విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బొడిగె విజయ్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధన్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, బాధ్యతలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు మానవీయ విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు ఒకరినొకరు గౌరవించుకుంటూ స్నేహభావంతో మెలగాలని, చిన్నతనం నుంచే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, గంధమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై పీ ఏ సీ చైర్మన్ గాంధీ సమీక్ష..

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పీ ఏ సీ చైర్మన్ అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ , డీసీలు సేవా ఇస్లావత్, శ్రీనివాస్ తో పాటు ఇంజనీరింగ్, ప్రాజెక్ట్స్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, యు బీ డీ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ కీలక ఆదేశాలు ఇచ్చారు..పెండింగ్ పనుల్లో వేగం... రోడ్లు, యు జీ డీ , వరద నీటి కాల్వలు, పార్కులు, స్మశాన వాటికల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి. కొత్త ప్రతిపాదనలు, టెండర్లు వేగంగా పూర్తి చేసి శంకుస్థాపనలు చేయాలి. వర్షాకాలం అప్రమత్తత... నాళాల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి, నీటి నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అన్ని శాఖలు సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలి. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం.... ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు రోడ్ల విస్తరణ, లింక్ రోడ్లు, ప్రత్యామ్నాయ రహదారులు ఏర్పాటు చేయాలి. పీజేర్ స్టేడియం అభివృద్ధి: పీజేర్ స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు. అయ్యాయని, దాన్ని




అన్ని హంగులతో క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పార్కుల సుందరీకరణ: పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది, పిల్లలకు ఆట పరికరాలు, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎం సీ ప్రేమ్ కుమార్, ఈఈ లు శిరీష, వశిధర్, డీ.ఈ.లు ఆనంద్, శ్రీదేవి, ఏసీపీ సురేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పల్లెపహాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి14 సంవత్సరాలు

**బునాది వరకే పరిమితమా!పూర్తి కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు...పడుతుందో...?**

**ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అయినా ప్రత్యేక దృష్టితో పూర్తి చేయించగలరా!అంటున్న గ్రామస్తులు**

ఆత్మకూరు(ఎం),ఆగస్టు27/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడు గ్రామంలో తేదీ 20 - 05 - 2013 రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పల్లె పహాడ్, పారుపల్లి,సారాగాండ్లగూడెం) నిర్మాణం కోసం అప్పుడున్న ఆలేరు ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి బిఆర్జీఎఫ్ నిధుల నుంచి 3 లక్షల రూపాయలుగా అంచనా వేసి అప్పటి పాలకులు శంకుస్థాపన చేయటం జరిగింది. అయినప్పటికీ ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇప్పటివరకు పూర్తి చేయకుండా అసంపూర్తిగానే ఉండడం జరిగింది.ఈ అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని ఇప్పుడున్నటువంటి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య అసంపూర్తిగా నిలిచిపోయిన ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్యేకమైనది బావించి ప్రజల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా దృష్టి సారించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టుల నేత కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలలో అన్నదానం...

**కోదాడ ఆగస్టు 27 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : రాష్ట్ర జర్నలిస్టుల నాయకులు కారింగుల అంజన్‌గౌడ్ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పిల్లలతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సమక్షంలో వారి చేతుల మీదుగా కేకును కట్ చేశారు. పిల్లలకు కేక్ తినిపించి వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారు. అనంతరం ఆశ్రమంలోని వికలాంగులందరికీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, సమాజహితం కోసం కలం పట్టే జర్నలిస్టులు.. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ జర్నలిస్టులు కుదుముల సైదులు, సన్నీరు మురళి, నజీర్ , గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, దామోదర్ , సంపత్, శ్రీనివాస్, వాసు, శేఖర్ సునీల్ , రంగా ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి




నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని మాధవపురి హిల్స్, పీజేఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలో బ్రహ్మసూత్ర మరకత శివలింగం విగ్రహ ప్రతిష్ఠాపన, చక్రపురి కాలనీలో శ్రీశ్రీశ్రీ ముద్గలేశ్వర ఆలయంలో శివలింగం ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, ప్రశాంతత, సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలకు అనుగుణంగా నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి, నూతన దేవాలయాల నిర్మాణానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, గోపాల్, కృష్ణ, మహాదేవరెడ్డి, బిజిలీ రాజు, రాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ్--పద్మావతి దంపతులపై విమర్శలు చేస్తే సహించేది లేదు: కాంగ్రెస్ నేతలు



**కోదాడ, ఆగస్టు 27 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన విమర్శలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషి ప్రజలకు కళ్లముందే కనిపిస్తోందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతూ, నిధులు మంజూరు చేయించి పనులు ముందుకు తీసుకెళ్లడంలో ఉత్తమ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని వారికి అండగా నిలవడం ఉత్తమ్, పద్మావతి దంపతులకు తెలుసన్నారు. బొల్లం మల్లయ్య యాదవ్ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు ఏం న్యాయం చేశారో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి అవసరాలు, పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ సమస్యల పరిష్కారం కోసం ఆయన హయాంలో చేసిన కృషిపై బహిరంగంగా చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. అధికారం కోల్పోయిన అక్కసుతో ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్న ఉత్తమ్, పద్మావతి దంపతులపై నిరాధార విమర్శలు చేయడం సరికాదన్నారు. కోదాడ అభివృద్ధిపై మాట్లాడే ముందు గత పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగత విమర్శలకు దిగితే కాంగ్రెస్ శ్రేణులు తగిన రీతిలో సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడితే స్వాగతిస్తామని, కానీ వ్యక్తిగత విమర్శలు, అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, సాగునీటి సౌకర్యాల విస్తరణ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ఉత్తమ్, పద్మావతి దంపతుల లక్ష్యమని నాయకులు తెలిపారు. కోదాడ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రాజకీయ విమర్శల కంటే ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి పెట్టాలని బొల్లం మల్లయ్య యాదవ్‌కు సూచించారు. రామినేని శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ భాయ్ ,చింతలపాటి శ్రీనివాసరావు, పిల్లుట్ల శ్రీనివాస్ బాల్ రెడ్డి , గంధం యాదగిరి, కంపాటి శ్రీనివాస్ , పాశం శ్రీనివాస్ ,మోదెం సైదిబాబు , బాయ్ జాన్,

## నోటీసొచ్చినా ఆందోళన వద్దు

**రామకృష్ణాపూర్, ఆగస్టు 27 (క్రైమ్ మిర్రర్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఫేజ్-2 నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. అవసరమైన ధ్రువపత్రాలను నిర్ణీత విధానంలో సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు.క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గల 1, 2, 3 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఫేజ్-2 నోటీసుల ప్రక్రియను గురువారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్‌ల వద్ద ఓటర్లు, బీఎల్ఏలు, స్థానికులతో మాట్లాడి నోటీసుల అందజేత, ధ్రువపత్రాల స్వీకరణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమన్నారు. అయితే అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నోటీసుల్లో పేర్కొన్న అంశాలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన వివరాలు అందించేలా ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని పార్టీ తరఫున బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భీమ మల్లేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# రాఖీ పండుగ వేళ.. హెల్మెట్ ధరించండి: జిల్లా ఎస్పీ పిలుపు

**చెల్లి కట్టే రాఖీ నీకు రక్షణ బంధం..**

**నువ్వు ధరించే హెల్మెట్ నీ ప్రాణానికి రక్షణ కవచం**

**కుటుంబం కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 27:** రాఖీ పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీ సందర్భంగా మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు. రద్దీ ప్రాంతాలు, మార్కెట్లు, బస్టాండ్లు, మహిళలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో షీ టీమ్స్ నిఘా కొనసాగిస్తాయని చెప్పారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే జిల్లా షీ టీమ్ నంబర్ 8712656772కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు రాఖీ పౌర్ణమిని ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్పీ కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. "చెల్లి కట్టే రాఖీ నీకు రక్షణ బంధం.. నువ్వు ధరించే హెల్మెట్ నీ ప్రాణానికి రక్షణ కవచం. రాఖీ కట్టే చెల్లి కోసం మాత్రమే కాదు.. నీ కుటుంబం కోసం కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి" అని ఎస్పీ పరితోష్ పంకజ్ పిలుపునిచ్చారు.

# ఓటర్లకు నోటీసులు

**-- స్పందించి సరైన సమాధానం ఇవ్వాలి: ఎద్దులపూరి కృష్ణ**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సార్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల్లో కొన్ని తప్పులు ఉండటంతో చిట్యాల మున్సిపాలిటీలో బీఎల్‌వోలు సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా స్పందించి సరైన సమాధానం ఇవ్వాలని కోరారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు






**అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ**

**-ప్రిన్సిపాల్ పావని కొటేశ్వరి**

**యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బ్రిలియంట్ పాఠశాలలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే రాఖీ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కడుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ తమ అనురాగాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పావని కొటేశ్వరి విద్యార్థులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెళ్ల ప్రేమకు, రక్షణకు సంకేతంగా నిలిచే ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆమె పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజుతో పాటు ఉపాధ్యాయులు యాదగిరి, రజిత, వైష్ణవి, విజయ, మెహరాజ్, అశ్విని, లావణ్య, మౌనిక, గౌతమి, భవాని, అఖిల, అనుష, ఉమ, సిందూజ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సైబర్ మోసగాళ్లకు షాక్.. రిటైర్డు ఉద్యోగి డిజిటల్ అరెస్ట్

నేరేడ్‌మెట్: సైబర్ నేరగాళ్లు విశ్రాంత ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేసి రూ. 85 లక్షలు దోచేయడంతో పాటు మరో రూ.42 లక్షలు కాజేసేందుకు బాధితుడిని బెదిరించడంతో నేరేడ్‌మెట్ పోలీసులను ఆశ్రయించడంతో కాపాడారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆగస్టు 21వ తేదీన నేరేడ్‌మెట్‌కు చెందిన 82 ఏండ్ల రిటైర్డు ఉద్యోగి శివయ్యకు ఓ నంబర్ నుంచి కాల్ వచ్చింది.. అవతలి వ్యక్తి తాను ఎన్ఐఏ అధికారినంటూ పరిచయం చేసుకున్నాడు. మీ ఆధార్ దుర్వినియోగం అయ్యిందని అబ్దుల్ సలాం అనే వ్యక్తి బ్యాంకు ఖాతాకు రూ. 2.5 కోట్ల మేర మోసపూరిత లావాదేవీలు జరిగాయని, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా అక్రమ ఖాతాలున్నాయంటూ బాధితుడిని భయపెట్టించారు. బాధితుడిని నమ్మించేందుకు తాము విశాఖపట్నం నుంచి మాట్లాడుతున్నామంటూ తెలుగులో చెబుతూ యూనిఫాం ధరించిన ఒక వ్యక్తి వీడియో కాల్‌లో మాట్లాడాడు. దీంతో ఆ వ్యక్తిని నిజమైన ఎన్ఐఏ అధికారిగానే బాధితుడు నమ్మాడు. మీకు ఎలాంటి సంబంధం లేదని తేల్చేందుకు ఆర్‌బీఐ వెరిఫికేషన్ చేస్తుందని, మీ బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని పరిశీలనకు ఆర్‌బీఐ నేతృత్వంలోని బ్యాంకు ఖాతాకు పంపించాలంటూ నమ్మించి అతడి బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ. 85.20 లక్షలు నిందితుల ఖాతాకు బదిలీ చేయించారు. మరుసటి రోజు ఫోన్ చేసి మరిన్ని డబ్బులు పంపించాలంటూ బెదిరింపులకు దిగా రు. దీంతో బాధితుడు స్థానికంగా ఉన్న కో ఆపరేటివ్ బ్యాం కుకు వెళ్లి తన ఖాతాలో ఉన్న మొత్తం డబ్బును సైబర్‌నేరగాళ్లు సూచించిన ఖాతాకు బదిలీ చేయడానికి ప్రయత్నించాడు. వృద్ధుడైన ఆయన ప్రవర్తనపై, ఆందోళనపై సిబ్బందికి అనుమానం వచ్చిబ్యాంకు సిబ్బంది ఆయనతో మాట్లాడారు. ఎవరికి డబ్బు పంపిస్తున్నారంటూ ఆయనను అడగడంతో ఎన్ఐఏ కేసు, ఆర్‌బీఐకి డబ్బులు పంపిస్తున్నానంటూ చెప్పారు. ఇదంతా మోసమని ఆయనకు బ్యాంకు చెప్పి..మీరు నేరేడ్‌మెట్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. నేరేడ్‌మెట్ స్టేషన్‌కు వెళ్లిన బాధితు డు విషయం చెప్పడంతో ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య నేతృత్వం లో సైబర్ క్రైమ్ టీమ్ అలర్ట్ అయ్యింది. బాధితుడికి నచ్చజెప్పి జరిగిన మోసం గూర్చి వివరించారు. ఎన్‌సీఆర్‌పీ లో బాధితుడితో ఫిర్యాదు చేయించి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులతో మాట్లాడి, బాధితుడు బదిలీ చేసిన రూ. 85.2 లక్షల నగదు ఉన్న ఖాతాను ఫ్రీజ్ చేయించారు. రూ. 42 లక్షలు సైబర్‌నేరగాళ్ల చేతికి చిక్కకుండా చేయడంతో నేరేడ్‌మెట్ పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.




# జర్నలిస్టుల పాదయాత్రతో ప్రభుత్వం కళ్లు తెరవాలి

- హామీలు ఇచ్చి అమలు చేయకుండా జర్నలిస్టులను వాడుకోవడం దుర్మార్గం
- జర్నలిస్టుల పాదయాత్ర చరిత్రాత్మకం
- ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వకుంటే జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జర్నలిస్టుల పాదయాత్రతో ప్రభుత్వం కళ్ళు తెరిచి జర్నలిస్టులకి ఇచ్చిన హామీమేరకు ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలని టిఆర్ఎస్, సిపిఎం, బిజెపి, తెలుగుదేశం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఎమ్మార్పీఎస్, పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో జూలై 22న ప్రారంభమైన జర్నలిస్టుల పాదయాత్ర, 25న వైరా ముగించుకొని, 27న సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు మండలాలతో పాటు గురువారం పెనుబల్లి మండలానికి చేరుకుంది. మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలి. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల ప్రతాప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం, టిడిపి, బిఎస్పి, ఎమ్మార్పీఎస్, పౌర హక్కుల సంఘం తదితర నాయకులు, మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు లు మాట్లాడారు. జర్నలిస్టుల పాదయాత్రతో ప్రభుత్వం కళ్లు తెరవాలని, జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల హామిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించే జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించాలని రోడ్డు ఎక్కి పాదయాత్ర చేయటం దారుణం అన్నారు. జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేసి మనుగడ సాధించిన ప్రభుత్వాలు ఏమీ లేవని, తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేసి వారి హక్కుల సాధనలో భాగస్వాములు అవుతామని హామీ ఇచ్చారు. పెల్లి పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యని ఒక బాధ్యతగా చేపట్టిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ప్రతి ఒక్కరిదని యూనియన్ల కతీతంగా జర్నలిస్టులందరూ సమస్య సాధనకు ఐకమత్యంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్య అందరిది అయినప్పుడు యూనియన్లు కూడా బాధ్యతగా ముందుకొచ్చి ఐకమత్యంతో ఇళ్ల స్థలాలు సాధించుకోవడం సులభతరం అవుతుందన్నారు. పెనుబల్లి మండలంలో ఇండ్ల స్థలాల కోసం కొన సాగుతున్న జర్నలిస్టుల పాదయాత్ర సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులకు భద్రాద్రి కొత్తగూడెం నుండి వచ్చిన సీనియర్ జర్నలిస్టులు తోకల శ్రీనివాస్, పూనేం ప్రదీప్, రవి, నాగేంద్ర, రాజు, అన్వేష్ రెడ్డి, అనిల్ లు తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని.. తప్పకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే దానిలో మా మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల పాదయాత్ర కార్యక్రమంలో... సిపిఎం జిల్లా నాయకులు చలమాల విఠల్రావు, గాయం తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ చంద్రశేఖర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు మాలోత్ రాధాకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మందడపు అశోక్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు తుమ్మలపల్లి రాజేశ్వరరావు, బిజెపి నాయకులు బొర్ర నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సీనియర్ జర్నలిస్ట్ చెక్కిలాల మోహన్రావు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరావు, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు రావూరి రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొలికపోగు వెంకటేశ్వర్లు, ఈ జర్నలిస్టుల పాదయాత్రలో ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .రాజశేఖర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టిబిజేపి జిల్లా కార్యదర్శి మానుకొండ రవికిరణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలబోల మధుశ్రీ, బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.ఎస్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, టిబీజేఏ కెమెరామెన్స్ జిల్లా కార్యదర్శి భూక్య గణేష్, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అర్షద్, యూషూప్, నాయకులు గంగుల గోపి, మందా శరత్, చిర్రా పవన్, పెరుమాళ్ళపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకకు హాజరైన చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వద్ద మునుగాల సుధాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బీమ్ భరత్, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ చేకుర్తి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మైసయ్య, ఎజాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, ప్రశాంత్‌తో పాటు పలువురు మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొడవలితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** ఇరుకుంట తండాలో పాత కక్షల నేపథ్యంలో వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటున్న తన అన్న విస్లావత్ రవిపై కొడవలితో దాడికి పాల్పడిన శంకర్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం విస్లావత్ రవి తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగా, అతని అన్న శంకర్ పాత కక్షలను మనసులో పెట్టుకొని కొడవలితో రవిపై దాడి చేశాడు. ఈ ఘటనలో కొడవలి దెబ్బ రవి ఎడమ భుజానికి తగిలి గాయమైంది. దీనిపై బాధితుడు రవి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దాడికి పాల్పడిన శంకర్‌ను గురువారం అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఎంతటి వారైనా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

